# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 29 ఆగస్టు, 2025 | పేజీలు : 08


## యువతి దారుణ హత్య..



**ప్రజాపక్షం/చిట్యాల:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని ఒడితల గ్రామానికి చెందిన కప్పల వర్షిని (22) సంవత్సరాలు యువతిగా గుర్తించిన పోలీసులు. గురువారం భూపాలపల్లి జిల్లా, కాటారం భూపాలపల్లి జాతీయ రహదారి అడవి ప్రాంతంలో మృతదేహం పోలీసులకు లభ్యం కాగా ఆ మృతదేహం వద్ద యువతి ఆధార్ కార్డుతో పాటు పసుపు కుంకుమ నిమ్మకాయలు, ఆనవాళ్ళతో యువతి మృతదేహం,గుర్తు తెలియని దుండగులు క్షుద్ర పూజలు చేసి బలిచ్చారా లేక అత్యాచారం చేసి హత్య చేశారా అనే కోణంలో అనుమనిస్తున్న పోలీసులు. ఈ ఘటనపై చిట్యాల ఎస్ఐ గన్నమనేని శ్రవణ్ కుమార్ ను వివరణ కోరగా మండలంలోని ఒడితల గ్రామానికి చెందిన కప్పల కవిత కుమారస్వామి దంపతుల కుమార్త వర్షిని ఈనెల 3న మిస్సింగ్ అయిందని తల్లి కప్పల కవిత ఈనెల 6న చిట్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి ఎఫ్ఆర్ఐ చేసి కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లు ఎస్సై తెలిపారు. కాటారం పీఎస్ పరిధిలో ఘటన జరగగా కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్న కాటారం పోలీసులుగా తెలిపారు.

# వరద ప్రభవిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రులు



**ప్రజాపక్షం/రామాయంపేట:** గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న బారీ వర్షాల వల్ల దెబ్బతిన ప్రాంతాల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిలు గురువారం రామాయంపేట మండలంలో వేర్వేరుగా పర్యటించారు. ఉదయం మంత్రి దామోదర్ రాజనర్సింహా పర్యటించగా సాయంత్రం మరోమంత్రి వివేక్ వెంకటస్వామి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావుతలతో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా వారు రామాయంపేట పట్టణంలో జలదిగ్బందంలో ఉన్న ప్రాంతాలను పరిశీలించి నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈసందర్భంగా మంత్రులు మాట్లాడుతూ బారీ వరదల్లో చిక్కుకున్న 60మందిని జిల్లా విపత్తు నిర్వహణ సిబ్బంది, రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాపాడినట్లు తెలిపారు. మరో ఘటనలో ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని అందులో ఒకరి మృతదేహం లబించిందని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరంతరం వరదలపై పర్యవేక్షిస్తున్నారన్నారు. ప్రభుత్వం పూర్తి అప్రమత్తతతో ఉందన్నారు. జిల్లాకు చెందిన ప్రభుత్వ యంత్రాంగం ప్రజలను కాపాడే పనిలో నిమగ్నమై ఉందన్నారు. వరద ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పిలను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. వారికి నిత్యవసర సరుకులు, బోజనాలు, బట్టలు, బెడ్‌షీట్లు అందజేయాలన్నారు. వచ్చే రెండు మూడు రోజుల్లో బారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమతంగా ఉండాలన్నారు. మంత్రి దామోదర్ రాజనర్సింహా రామాయంపేట పట్టణంలోని హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వారికి దైర్యం చెప్పారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పర్వతాపూర్‌లో కూలిపోయిన బ్రిడ్జిని పరిశీలించి అధికారులు తీసుకుంటున్న సహాయక చర్యలను అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న రహదారులు, బ్రిడ్జిలను వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. వారి వెంట అడిషనల్ కలెక్టర్ నగేష్, నాయకులు ఆంజనేయులుగౌడ్, సుప్రబాత్‌రావు, రమేష్‌రెడ్డి, సరాపు యాదగిరి, గజవాడ నాగరాజు, దేమె యాదగిరి, బండారి మహేందర్‌రెడ్డి, కుమార్‌సాగర్, హన్మంతరావు, అమరసేనారెడ్డి, తహాశీల్దార్ రజనికుమారి, ఎంపిడివో షాజిలోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యా రంగానికి
# ప్రభుత్వం ప్రత్యేక కృషి
### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** రాష్ట్రంలో విద్య రంగానికి ప్రత్యేక కృషి చేస్తుందని, విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించడానికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మంజూరునగర్ లోని ప్రభుత్వ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంట గదిలో విద్యార్థులకు పెట్టే ఆహార పదార్థాలను కలిసి చూశారు. అనంతరం ఎమ్మెల్యే అన్ని తరగతి గదులను కలియ తిరుగుతూ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. తరగతి గదుల్లో కూర్చోడానికి బెంచీలు కావాలని పలువురు విద్యార్థులు అడిగారు. అదేవిధంగా, తరగతి గదులకు కిటికీలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు వర్షం నీరు తరగతి గదుల్లోకి వస్తుందని పలువురు విద్యార్థులు తెలిపారు. సీసీ రోడ్లు, బాత్రూమ్స్, డార్మెటరీ, డ్రైనేజీ, తరగతి గదిలోకి పాములు రావడం తదితర సమస్యలను విద్యార్థులు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులను అట్టి సమస్యలను త్వరితగతిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంద న్నారు. అన్ని వసతి గృహాల్లో ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతోపాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, పీసీసీ సభ్యులు చల్లూరి మధు, మాజీ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్ ముంజాల రవీందర్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో
# విద్యార్థుల సంఖ్య పెంచాలి
### కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ:** పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం, తదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల రోజువారి ముఖ గుర్తింపు హాజరు నమోదు, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదైన విద్యార్థుల సంఖ్య వివరాలను డీఈవో వాసంతి, వివిధ మండలాల ఎంఈఓ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల రోజువారి ముఖ గుర్తింపు హాజరు శాతాన్ని పెంచాలన్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలియజేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టితో కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ సరైన రీతిలో నమోదు చేయాలన్నారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి ని పరిశీలించి అభ్యసన సామర్థ్యాలను గురించి ఉపాధ్యాయులు అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యకు సంబంధించిన పలు అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వివిధ మండలాల ఎంఈవోలు, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్లు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మోదీ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్ ప్రైవేటీకరణను ప్రతిగటిద్దాం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** కేంద్రం లోని మోడీ ప్రభుత్వం విద్యుత్ ప్రైవేటీకరణకు పూను కుంటున్నదని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి గంగుల దయాకర్ అన్నారు. ఈరోజు 25 సంవత్సరాల క్రితం జరిగిన విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన ముగ్గురు రామ కృష్ణ బాలస్వామి విష్ణువర్ధన్ రెడ్డి లను గుర్తు చేసుకుంటూ వీరులకు ఈరోజు ఖిలా వరంగల్ పడమర కోట, తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళుల ర్పించారు. న్యూ డెమోక్రసీ గ్రేటర్ వరంగల్ కమిటీ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గంగుల దయాకర్ మాట్లాడుతూ గతంలో విద్యుత్ రంగం రాష్ట్రాల జాబితాలో ఉండేదని కేంద్రం లోని మోడీ ప్రభుత్వం 2023 చట్టం ద్వారా తన ఆధీనంలోకి తీసుకొని బడా పెట్టుబడిదారులైన కార్పొరేట్లు అంబానీ ఆదానీలకు విద్యుత్ రంగాన్ని అప్పగిస్తున్నదని ఆయన అన్నారు. నేడు చంద్రబాబు మోడీ ఒక్కటై దేశ కార్పొరేట్లకు బహుళ జాతి సంస్థలకు సామ్రాజ్యవాద దేశాలకు తొత్తుగా మారిపోయి ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన విమర్శించారు. రాబోవు రోజుల్లో మోడీ ప్రభుత్వం చేస్తున్న విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడటమే వారికి, అందించే ఘనమైన నివాళులు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గద్దల ప్రభాకర్, ఇనుముల కృష్ణ, అయిత యాకయ్య, బండి చంద్రమౌళి, ఎండి అక్బర్, రాజు, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజరేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**ప్రజాపక్షం/వరంగల్ :** బిసి రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరిపితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములుఅన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో నోటిఫికేషన్ ఇచ్చి చివరివారంలో జెడ్పీటిసి, ఎంపిటిసి స్థానాలకు, అక్టోబర్ మొదటి వారంలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించబోతున్నటు ్లతెలుస్తుందని, అందుకోసం సెప్టెంబర్ రెండవ తేదీన ఫైనల్ ఓటరు జాబితా ప్రకటించనున్నట్లు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ ప్రకటించడంతో రిజర్వేషన్ పై సందిగ్ధంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపించినా, రిజర్వేషన్స్‌పై ఆర్డినెన్స్ గవర్నర్ కు పంపించిన రెండు కూడా రాష్ట్రపతి వద్ద పెండింగ్ లోఉన్నాయని, కావాలని కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం బిసి రిజర్వేషన్ లను అడ్డుకుంటున్నదన్నారు.

ఇప్పటికైనా బిసి వ్యతిరేక వైఖరి విడనాడి బిసి రిజర్వేషన్ బిల్లులను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని, లేనిచో బిసిల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి చేయకుండా నామమాత్రంగా ప్రయత్నించడంలోని అంతర్యాన్ని బిసిలు గమనిస్తున్నారన్నారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఉన్న పార్టీలకు మనుగడ ఉండబోదని హెచ్చరించారు. రాజకీయాలకతీతంగా బిసిలు డిమాండ్స్ సాధనకై ఐక్యంగా ఉద్యమించాలన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన దుబ్బరి సైదులు అనారోగ్యంతో మృతిచెందాడు.

విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సైదు మృతదేహం వద్ద నివాళులర్పించి రూ. 5000 అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు బందెల బాలరాజు, రాయపర్తి గ్రామ పార్టీ ఇన్‌ఛార్జి గాదె రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గారె నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రాంచందర్, ప్రధాన కార్యదర్శి చందురాం, ఫౌండేషన్ ప్రతినిధులు, గజవెల్లి ప్రసాద్, ఎండీ యూసుఫ్, ఐత కుమార్, ఉబ్బని సింహాద్రి, గారె వెంకన్న, గారె నరేశ్, ఎండీ యాకూబ్, గారె బాబు, గారె విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మహిళా మార్ట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధా రాణి అన్నారు. గురువారం కాశీబుగ్గ సర్కిల్ ఆఫీస్ వద్ద కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మహిళా సంఘాల ఉత్పత్తుల విక్రయానికి మార్ట్ ఏర్పాటు కోసం క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలకు కొటీశ్వరులు చేయాలనే దృఢ సంకల్పంతో మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగా స్వయం సహాయక మహిళ సంఘాల వారి వివిధ రకాల ఉత్పత్తులను ప్రోత్సహించుటకు గాను మహిళ మార్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు. వరంగల్ పరిధి కి సంబంధించి కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం లో గ్రౌండ్ ఫ్లోర్ లో గల 5 గదులను పునరుద్ధరించి, నవికరించి మహిళ మార్ట్ త్వరితగతిన ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఏసిపిలు ఖలీల్ ప్రశాంత్ ఇంచార్జి ఈఈ సంతోష్ బాబు, సూపరిండెంట్ హబీబ్ ఆర్ఓ షెహజాది బేగం, టిపిఎస్ లు అనిల్, శ్రీకాంత్, ఏఈ హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తగా ఉండాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డెమో ఈదురు అనిల్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలను మేరకు అనిల్ కుమార్ నర్సంపేట పిపి యూనిట్, చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మండలంలో ఆరోగ్య ఉప కేంద్రం జల్లిలోని బోడతండ డెంగ్యూ పాజిటివ్ ఏరియాలో పర్యటించి అవగాహన కల్పించినారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌కు అనుకూలంగా సంక్రమిత వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడు వాపు, నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, రక్త విరేచనాలు, జ్వరం మొదలగు వ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కావున ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలుషితము గాని ఆహారము, నీరు తీసుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, పెరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని వ్యాధులకు గురికాకుండా ఉండాలన్నారు. గ్రామంలో డెంగీ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి ఇంటికి వెళ్లి తగిన సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వైద్య,ఆరోగ్యశాఖ వివిధ శాఖల సమన్వయంతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యం పై అవగాహన కల్పిస్తూ, అవసరమున్న వారికి తగిన సేవలందిస్తున్నామన్నారు. గర్భిణీ స్త్రీలకు అందించే సేవలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ ఆఫీసర్ నంద, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు కవిత, శివాజీ, లలిత, ఆశ కార్యకర్తలు సునీత, లలిత, పద్మ, రేణుక, రాధా, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు ముందే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** వచ్చే నెల సెప్టెంబర్ లో తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసి, అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆర్టీసి బిసి సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గొలనకొండ వేణు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు వందకు వంద శాతం క్రియాశీలకంగా పని చేశారన్నారు. ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం వచ్చి కూడా రెండు సంవత్సరాలు కావస్తుందని, కానీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఎజెండాలో ఇచ్చిన హామీ ప్రకారం ఆర్టీసిని పూర్తి స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేసి, అపాయింటెడ్ డేట్ ను ప్రకటిస్తామన్న హామీని విస్మరించడం చాలా బాధాకరమన్నారు. అడుగు దూరంలో ఆగిన ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం 90శాతం పూర్తి అయ్యిందని, ఒకే ఒక్క కలం పోటుతో విలీనం తేదీ కోసం 40 వేల మంది ఆర్టీసీ కార్మికులు వేల కళ్లతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత రాష్ట్రంలో అతి తక్కువ జీతాలతో ఎక్కువ కష్టపడుతున్న ఆర్టీసీ కార్మికులకు సెప్టెంబర్ మొదటి వారంలో విడుదల కానున్న స్థానిక ఎన్నికల కోడ్ ను దృష్టిలో పెట్టుకొని పెండింగ్ లోనున్న రెండు పీఆర్సీలలో ఒక పీఆర్సీ ఏప్రిల్ 2021 తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులతో సమాన జీత భత్యాలు ఉండే విధంగా 48శాతం ఫిట్ మెంట్ ప్రకటించాలన్నారు. కావున వేతన సవరణ కోసం ఆర్టీసీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని, తద్వార ప్రభుత్వ విలీనం చేస్తే యావత్తు ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటామన్నారు.

## ఎన్నికల ఓటర్ జాబితా డ్రాఫ్ట్ ప్రకటన

**ప్రజాపక్షం/నెక్కొండ:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని 39 గ్రామపంచాయతీలలో శుక్రవారం ఎన్నికల ఓటర్ డ్రాఫ్ జాబితాను ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శి లు, బిఎల్ఓ లు, గ్రామ పంచాయతీలలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా నెక్కొండ మేజర్ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం మాట్లాడుతూ ఓటర్లు తమ కుటుంబ సభ్యులు అందరూ ఒకే వార్డులో వరుస క్రమంలో ఉన్నారో లేరో చూసు కోవాల్సిందని లేనియెడల వారు ఈనెల 30 సాయంత్రం ఐదు గంటల లోపు అభ్యంతరాలను తెలపాలని (గ్రామాలలో బిఎల్ఓ కు వ్రాతపూర్వకంగా దరఖాస్తు చేయాలని) ఆయన సూచించారు.

## మెట్టు సాయిపై పలువర్గాల విమర్శలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, హైదరాబాద్ నగరంలోని గోషామహల్ ప్రాంతం ఆగఘపురం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గెటప్ లో వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీతో పాటు పలు వర్గాల ప్రజలు సాయికుమార్ పై పలు విమర్శలు చేస్తున్నారు. సాయికుమార్ ముఖ్యమంత్రిపై చూపే ప్రేమ విధానం ఇది కాదని విగ్రహాలను నవరాత్రుల అనంతరం నిమజ్జనం చేస్తారని మరి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని నిమజ్జనం చేయడం ఎంతవరకు సమంజసమని, ఇది సనాతన హిందూ ధర్మానికి విరుద్ధంగా ఉందని, సరైన విధానం కాదని పండితులు పామరులు సైతం సాయికుమార్ పై పలు విమర్శలు చేస్తున్నారు.

## కమ్యూనిస్టుల పోరాటం ఫలితంగానే రైతులకు ఉచిత విద్యుత్

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 25 ఏండ్ల క్రితం కమ్యూనిస్టులు ప్రాణాలు అర్పించిన కారణంగానే రైతులకు ఉచిత విధ్యుత్తు అమలు అవుతుందని వరంగల్ జిల్లా సిపిఐ నాయకులు చింతకింది కుమారస్వామి అన్నారు . గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలో బషీర్‌బాగ్ విధ్యుత్తు పోరాటంలో అమరులకు నివాళులు అర్పించారు.

ఈ సందర్బంగా నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రైతాంగాన్ని విస్మరించడంతో 9 వామపక్ష పార్టీలు చేపట్టిన విధ్యుత్తు ఉద్యమంలో ముగ్గురు అమరులు పోలీసుల కాల్పుల్లో మృతి చెందినారన్నారు . కమ్యూనిస్టు ఉధ్యమకారుల అమరుల ఫలింతగానే రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విధ్యుత్తు పథకాం అమలు చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కన్వీనర్ కడియాల క్రాంతికుమార్ ,మామిండ్ల చిన్న అయిలయ్య ,పెద్ద అయిలయ్య ,సమ్మయ్య ,రాజన్న ,రవి మాదం రవి ,సాదం కుమారస్వామి తదితరులు పాల్గోన్నారు .

## కాంగ్రెస్ నుంచి బిఆర్ఎస్‌లోకి చేరికలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని జయరాంతండాఎస్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకుడు బానోతు పద్మ రవి, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు సూర్య, కాంగ్రెస్ నాయకులు, గుగులోతు నర్సింహ, బాదావత్ రమేశ్, గుగులోతు నరేశ్, భూక్య బాలు, గుగులోతు నర్సింహ, గుగులోతు హామర్‌సింగ్, బానోతు బాలు, గుగులోతు సురేందర్, బానోతు హచ్య, బానోతు లచ్చు, గుగులోతు రమేశ్, గుగులోతు ప్రవీణ్, బాదావత్ శ్రీనివాస్‌లు చేరికలు కమిటీ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి సారథ్యంలో బుధవారం హైదరాబాద్‌లో మాజీ మంత్రి, పాలకుర్తి బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇన్‌ఛార్జి గుడిపూడి గోపాల్ రావు, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్‌నాయక్, బద్దం వేణుగోపాల్‌రెడ్డి, లేతాకుల మధూకర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్‌రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షుడు అష్రఫ్ పాషా, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, కోల సంపత్, సాయి, అనిల్, ప్రవీణ్, గ్రామాధ్యక్షుడు గుగులోతు రమేశ్, గుగులోతు జగన్, గుగులోతు గౌస్‌నాయక్, బాదావత్ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కెయు మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్లేస్‌మెంట్ నాలెడ్జ్ కేంద్రం

ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : కేయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఒక ప్లేస్ మెంట్ నాలెడ్జ్ కేంద్రం అని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామ చంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఉమెన్స్ ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు గురువారం విశ్వవిద్యాలయం సెట్ హాల్లో కళాశాల ప్రిన్సిపాల్ కె. బిక్షాలు అధ్యక్షతన జరిగిన విద్యార్థుల అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ వల్లూరి రామ చంద్రం మాట్లాడుతూ ఈ సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు విశ్వవిద్యాలయంలోని వసతుల గూర్చి, అధ్యాపకులతో నాణ్యమైన విద్యను అందించడంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపక బృందం ముందంజలో ఉందని విశ్వవిద్యాలయంలో ఎలాంటి ర్యాగింగ్ ఉండదని, విద్యార్థినులకు మహిళ సెక్యూరిటీ ద్వారా భద్రత కల్పిస్తున్నామని కళాశాలలో విద్యార్థినులను మా సొంత పిల్లల లాగా చూసుకుంటామని వివిధ జిల్లాల నుండి ఇతర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని అన్నారు. విద్యతోపాటు ఆల్ రౌండ్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులకు ప్రతి సెక్షన్ కి ఒక కోఆర్డినేటర్ ఉంటారని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ధైర్యంతో ముందుకు సాగాలని అన్నారు. ఎన్.ఐ.టి నుండి అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎమ్.సైలజ కుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా సాధించాలి అంటే పట్టుదలతో ముందుకు సాగాలని మానవ శరీరానికి జ్ఞానేంద్రియాలు ఎంత అవసరమో ఇంజనీరింగ్ చదువుకోవాలనుకునే విద్యార్థులకు అన్ని కోర్సులు కూడా అలాంటివే అని సమాజానికి ఏ కోర్సైన ఉపయోగపడుతుందని అందరూ ఒకే దానికి మొగ్గు చూపాల్సిన అవసరం లేదని ప్రతి సబ్జెక్టు కు విద్యార్థులు మక్కువ చూపాలని అన్నారు. ఉదయం సాయంత్రం రిజిస్టర్ కళాశాలను పర్యవేక్షిస్తారని విద్యార్థులకు అనుకూలమైన వసతులు కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతామని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వాణిశ్రీ, వీణ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్గత రోడ్లతో పల్లె సీమల అభివృద్ధి

ప్రజాపక్షం/నెక్కొండ: గ్రామీణ ప్రాంతాల్లోని అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయడంతో పల్లె సీమలు అభివృద్ధి చెందుతాయని నర్సంపేట శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లో పత్తిపాక, సాయి రెడ్డి పల్లి, గ్రామాలకు పక్క బీటీ రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి పంచాయతీ రాజ్ ఇ ఇ ఇజ్జగిరి, తాసిల్దార్ వేముల రాజుకుమార్ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ సంబంధిత ఇంజనీర్లతో ఆ గ్రామాలను ఆ గ్రామాలకు లింకుగా ఉన్న గిరిజన తండాలను కలుపుతూ అంతర్గత రోడ్డు సౌకర్యం కల్పించుటకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. దీంతో మండల కేంద్రానికి పత్తిపాక సాయిరెడ్డి పల్లి పరిసర తండాలో దూర భారం తగ్గుతుందని ఆయన అన్నారు. ప్రజలకు కావలసిన కనీస వసతులు కల్పనకు మా ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, మండల బక్కీ అశోక్, హరిప్రసాద్, చెన్నకేశవులు, శివకుమార్, శ్రీనివాస్, తిరుమల్ చౌహాన్, ఈదునూరు సాయి కృష్ణ, హనుమంతరావు, పోలిశెట్టి భాను, చల్ల శ్రీపాల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# సుధాకర్ రెడ్డికి సిపిఐ ఘన నివాళులు



ప్రజాపక్షం /ఎల్కతుర్తి : సీపీఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, ఉత్తమ పార్లమెంటు సభ్యుడు సుధాకర్ రెడ్డి కి ఘన నివాళులు అర్పించారు. గురువారం భారత కమ్యూనిస్టు పార్టీ ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ శాఖ కార్యదర్శి సూర మొగిలి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్ హాజరై మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి పదో తరగతి చదువుతున్నప్పుడే బ్లాక్ బోర్డు, చాక్పీస్ లేవని నిరసన కార్యక్రమాన్ని చేపట్టాడని, కర్నూలు జిల్లాలో మొట్టమొదటిసారిగా విద్యార్థి సంఘానికి ఎన్నికై విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించారని, జిల్లాలో పనిచేస్తూ మొట్టమొదట ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనాడని అన్నారు. అనంతరం అనేక పోరాటాలు నిర్మించి 2014లో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికై మూడు పర్యాయాలు కొనసాగినాడని, నల్లగొండ నుండి రెండుసార్లు ఎంపీగా ఎన్నికై ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడని అన్నారు. కార్మికుల హక్కుల కోసం కార్మిక సంఘం పార్లమెంటరీ స్థాయి సంఘం చైర్మన్ గా కూడా చేసినాడని, అంతటి మహోన్నత వ్యక్తిగా సురవరాన్ని పార్లమెంటు గుర్తించిందని, గ్రామీణ ఉపాధి పథకం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో జరిగిన పోరాటాల్లో సురవరం సుధాకర్ రెడ్డి తన గళాన్ని విప్పి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సాధించుటలో గణనీయమైనదని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్, మండల కార్యవర్గ సభ్యులు గొట్టేముక్కల మనోహర్ రావు, గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జూపాక రవీందర్, కర్రె రాజు, విద్యార్థి సంఘం నాయకులు కొండ చరణ్, ఊరుగొండ మొగిలి, గండికోట రాజు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల సాధనకు జంగ్ సైరన్ మోగిస్తాం

ప్రజాపక్షం/హనుమకొండ : ఉద్యోగుల సమస్యల సాధనకు జంగ్ సైరన్ మోగిస్తాం మోగిస్తామని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు అన్నారు. ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం చైర్మన్ ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని టీజీఓ భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ,కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, పెన్షనర్స్, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర జేఏసీ తీసుకుంటున్న కార్యాచరణను హనుమకొండ జిల్లాలో ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లి విజయవంతం చేయాలో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తికావస్తున్న సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని పేర్కొన్నారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు కార్యాచరణ ప్రకారం హనుమకొండ జిల్లా నుంచి మొదటగా ఎనిమిదో తేదీన బస్సు యాత్ర మొదలవుతుందని ఆ బస్సు యాత్రతో రాష్ట్ర జేఏసీ మొత్తం హన్మకొండకు చేరుకుంటుందని ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సబ్ కమిటీ మరియు అధికారుల కమిటీ ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరపడానికి మాత్రమే పరిమితమై సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. పిఆర్‌టియు అధ్యక్షులు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు హనుమకొండ జేఏసీ పక్షాన ఉద్యమాన్ని కార్యాచరణని ముందుకు తీసుకెళ్తామని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన కార్యాచరణను విజయవంతం చేయుటకు తమ సంఘం పక్షాన ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నేతలు ఆకుల రాజేందర్, జగన్ మోహన్ రావు , తిరుపతి రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ కుమార్, రెడ్డి, వినోద్, రాజేష్ కుమార్, ప్రభాకర్, విజయ్ మోహన్, గోపాల్ రెడ్డి, వీరన్న, హుస్సేన్ అశోక్,రాజు, పాల్గొన్నారు.

# ఘనంగా ఇన్వెస్టిచర్ సెరమనీ వేడుకలు




ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : జిల్లాలోని నక్కలగుట్ట లో ఉన్న కార్పొరేట్ నారాయణ విద్య సంస్థలో ఘనంగా ఇన్వెస్టిచర్ సెరమనీ వేడుకలు జరిగినట్లు ప్రిన్సిపాల్ వి అలేఖ్య ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన సుబేదారి సిఐ రంజిత్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే.. రేపటి పౌరులు అన్నారు. అదేవిదంగా ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానంలో నిలువాలన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ మాట్లాడుతూ ఒక్క దీపంతో పది దీపాలు ఏ విదంగా వెలిగేస్తామో.. అదేవిదంగా ఒక్క విద్యార్థి క్రమశిక్షణ చూసి పది మంది విద్యార్థులు నేర్చుకునే విదంగా మేదలాలన్నారు. ప్రతి విద్యార్థి చదువులో ముందంజలో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి అలేఖ్య, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ,జోనల్ సాఫ్ట్ స్కిల్ ట్రై నర్ లక్ష్మాతి, సాయి చరణ్, మినా కుమారి, అకాడమిక్ డిన్ రాజశేఖర్, ఏఓ ఎండి ఆదిల్, వైస్ ప్రిన్సిపాల్ అనూష, కరుణశ్రీ,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పోరాట యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : భారత కమ్యూనిస్టు పార్టీ దిగ్గజం, ఎర్ర సూర్యుడు సురవరం సుధాకర్ రెడ్డి దేశంలోనే గొప్ప పోరాట యోధుడు అని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిరబోయిన కరుణాకర్, హనుమకొండ మండల కార్యదర్శి యేషబోయిన శ్రీనివాస్ అన్నారు. గురువారం సురవరం సుధాకర్ రెడ్డి మరణాన్ని స్మరించుకుంటూ గంగసాని తిరుమలరెడ్డి నగర్ లో సంతాప సభ నిర్వహించారు. ఈ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిరబోయిన కరుణాకర్, హనుమకొండ మండల కార్యదర్శి యేషబోయిన శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి పోరాట పటిమను, ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకువెళ్ళాలని అన్నారు. ఆయన ఆశయాల సాధనే నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కందిమల్ల సునీత, బానోతు జ్యోతి, పాశం హనుమంతు, చింతకింది సురేష్, నర్రా సురేష్, నర్రా నరేష్, చెలుకల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాబా మందిరంలో నవరాత్రి వేడుకలు

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలు హనుమకొండ సాయిబాబా మందిరంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగించడానికి మందిరంలో మట్టి గణపతిని ప్రతిష్టించారు. గురువారం నిర్వహించిన ఆది దేవుని పూజా కార్యక్రమాలలో మందిర చైర్మన్ మతుకుమల్లి హరగోపాల్ ధర్మకర్త నిమ్మల శ్రీనివాస్, వాగ్దేవి విద్యా సంస్థల అధినేత చందుపట్ల దేవేందర్ రెడ్డి, వాహిని , వెంకన్న కళ్యాణి దంపతులు తదితరులు పాల్గొన్నారు. మందిర పూజారులు కిషోర్ శర్మ ,మణి శర్మ, చందు లు పూజ నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

# దాసు రఘురాంకు ఘనంగా నివాళులు

ప్రజాపక్షం/హసన్ పర్తి : బీసీ నాయకుడు దాసు సురేష్ తండ్రి అమరజీవి దాసు రఘురాంకు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి ఘనంగా నివాళులు అర్పించారు. హసన్ పర్తి లోని వారి ఇంటివద్ద రఘురాం అమరత్వాన్ని పురస్కరించుకొని రఘురాం చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాసు రఘురాం పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా జాయిన్ అయి సబ్ ఇన్స్పెక్టర్ గా సర్వీసులో 36 సంవత్సరాలు నీతి నిజాయితీ కమిట్మెంట్ తో పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, రాజ్యాధికార సమితి నాయకులు గంటి వీరేందర్ గౌడ్, రవి యాదవ్, ఆర్టీసీ మంథని డిపో మేనేజర్, వరంగల్ వాయిస్ వ్యవస్థాపకులు గద్దం కేశవమూర్తి, సోమిశెట్టి హర్షవర్ధన్ రావు, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు

ప్రజాపక్షం/వేలేరు : గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు వేలేరు మండలంలోని వివిధగ్రామాలలో గణేష్ విగ్రహాలను ప్రతిష్టించి భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలోని ఎస్‌సీ కాలనీలో మైత్రి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అక్కల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం వినాయకున్ని ట్రాక్టర్లో ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రతిష్ఠించి వేదపండితులచే ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో మైత్రి గణేష్ ఉత్సవకమిటీ ఉపఅధ్యక్షుడు జోగు మురళి,ప్రధానకార్యదర్శి మోతె రవిందర్,అంది ప్రవీణ్ తదతరులు పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు.

# గ్రామపంచాయితీలలో ఓటరు లిస్టు ప్రదర్శన

ప్రజాపక్షం/వేలేరు : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు వేలేరుమండలంలోని వివిధ గ్రామపంచాయితీలలో గ్రామానికి సంబందించిన ఓటరు లిస్టులను గురువారం గ్రామపంచాయితీకార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రదర్శించడం జరిగిందని ఎంపిడిఒ లక్ష్మీప్రసన్న తెలిపారు.ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ త్వరలోనే గ్రామపంచాయితీ ఎన్నికల నోటిఫికేషన్ రానున్నదని అందుకు సంబందించి అర్హులైన ఓటరు అభ్యర్థుల లిస్టులను గ్రామపంచాయితీ కార్యాలయాలలో ప్రదర్శించడం జరిగిందని,29,08,2025 రోజున మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రథినిధులతో సమావేశం,30,08,2025న గ్రామీణ ఓటర్లను వార్డు వారిగా ఏర్పాటు చేయడం 31,08,2025 ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల అధికారికి దరకాస్తులను స్వీకరించడం జరుగుతోందని 02,09,2025 తుది జాబితా ప్రదర్శించడం జరుగుతోందని తెలిపారు.

# అనుమతులు లేకుండా డిజె సౌండ్స్ నిర్వహించకూడదు: ఎస్సై సురేష్

ప్రజాపక్షం / వేలేరు : మండలంలోని గ్రామాలలో ఎవ్వరైనా అనుమతులు లేకుండా డిజె సౌండ్స్ నిర్వహించకూడదని ఎస్సై ఎ సురేష్ బుధవారం వేలేరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డిజె యాజమాన్యంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో గాని,గణేష్ మండపాలవద్ద గాని స్థానికి పోలీస్ స్టేషన్‌లో అనుమతులు లేకుండా డిజె శబ్దాలను నిర్వహించకూడదని అన్నారు. ఎవ్వరైనా అనుమతులు లేకుండా డిజె సౌండ్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీకోవడం జరుగుతోందని తెలిపారు.

## ప్రయాణికులకు పోలీసుల విజ్ఞప్తి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** గానుగుపహాడ్ బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నందున వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులో ఉందని కావున భారీ వాహనదారులు, ఇతన వాహనదారులు ముందుగానే వేరే దారి గుండా మీ ప్రయాణం చేసుకోవాలని జనగామ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వాహనదారులందరు, స్కూల్ బస్ డ్రైవర్లు, యాజమాన్యాలు ప్రత్యామ్నాయ దారిని చూసుకోవాలని సూచించారు.

## 30న జాబ్‌మేళా

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాల కొరకు ఈనెల 30వ తేదీన శనివారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాబ్‌మేళాలో పాల్గొనాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు తమ సర్టిఫికెట్స్‌తో పట్టణంలోని కలెక్టరేట్‌లో జరిగే జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు సీనియర్ అసిస్టెంట్ 79954 30401 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

## చేయూత పరికరాల కొసం, పిల్లల గుర్తింపు పక్కాగా చేపట్టాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** చేయూత పరికరాల కొరకు ప్రత్యేక అవసరాల పిల్లల గుర్తింపు పక్కాగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. గురువారం సమగ్ర శిక్షణ, ఏఎల్ఐఎమ్ సీవో సంయుక్తంగా నిర్వహించిన వికలాంగుల మదింపు అవసరమైన పరికరాల గుర్తింపు కార్యక్రమం ప్రెస్టన్ ఇన్‌స్ట్యూట్‌లో జరుగగా జేసి పింకేష్‌కుమార్, డీఈవో సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. అనంతరం ఆయన ప్రత్యేక అవసరాల గుర్తింపు ప్రక్రియ ఎలా సాగుతుందని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి పరికరాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ అనురాధ జాదవ్, స్టాఫ్ నర్స్, ప్రెస్టన్ కరెస్పాండెంట్ ప్రవీణ్, హెచ్ఎం లక్ష్మి నర్సమ్మ, సీఎంవో నాగరాజు, శంకర్‌రావు, ఫిజియోథెరపిస్ట్‌లు ప్రసాద్, సురేఖ, పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి

**ప్రజాపక్షం/ములుగు:** లంబాడీలు తమ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. ములుగు పట్టణంలో లంబాడీల కుల పెద్ద గోవింద్‌నాయక్ ఇంటి వద్ద శ్రీనివాస్‌కాలనీయందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై మాట్లాడుతూ లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. లంబాడీ సంస్కృతి సాంప్రదాయాలను చాటి చెప్పే పండగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండగ అని, తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం, ఈ పండగను యువతులు వారి మనసులో కోరికలు కోరుకోవడం కోరికలు నెరవేరుతాయని పెళ్లి కానీ అమ్మాయిలు శ్రావణ మాసంలో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో తీజ్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుగులోత్ కిషన్, ఆంగోత్ వినాయక్, కోశాధికారి పాద్య రవి, ఆలోత్ దేవ్‌సింగ్, తిరుపతిరెడ్డి, అజ్మీర సమ్ములు, జరుపుల బాలు నాయక్, బానోత్ దేవ్ సింగ్, భూక్య సోమనాయక్, పోరిక మోహన్ లాల్, ఉపాధ్యక్షులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రూ.800కోట్లతో ఎమ్మెల్యే కడియం ఎక్కడ అభివృద్ధి చేశారు



**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని ప్రధాన సమస్యగా ఉన్న రోడ్ల సమస్య పరిష్కారం కోసం తమ్మడపల్లి జి గ్రామం నుండి ఘనపూర్ వరకు వెళ్లే రోడ్డు కెనాల్ కాల్వ నిర్మాణం చేసే దగ్గర గత 6 సంవత్సరాలుగా అత్యంత ప్రమాదకరంగా మారిందని, రూ.800కోట్లతో ఎమ్మెల్యే కడియం ఎక్కడ అభివృద్ధి చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని బీజేపి మండల అద్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్ అన్నారు. గురువారం రోడ్డుపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్టించుకుని రోడ్డును ఏర్పాటుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పాషా, నాయకులు రవి, రాజు, కవిత, సురేష్‌గౌడ్, ప్రేమ్‌గౌడ్, యాదగిరి, వినయ్, మల్లయ్య, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

**వెంటనే రోడ్డు వేయాలి...**

ఘనపూర్ నియోజకవర్గం నుండి తిమ్మంపేట మీదుగా జఫర్‌గడ్ నుండి ఖమ్మం వెళ్లే రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిందని వెంటనే రోడ్డును బాగు చేయాలని బీజేపి మండల అద్యక్షులు కోరుకొప్పుల నగేష్ గౌడ్ కోరుతూ రోడ్డుపై నాటు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షురాలు శ్వేత, మండల కార్యదర్శి కవిత, నాయకులు ప్రవీణ్, స్వామి, స్వప్న, పరిపూర్ణ చారి, సురేందర్, శోభన్, మహేష్, సరిత, సునీత, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల చేయూత పింఛన్ పెంచాలి




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వికలాంగులు, చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని లేకుంటే ముఖ్యమంత్రి పదవి నుండి తప్పుకోవాలని ఎమ్మార్పీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి రాష్ట్ర నాయకులు లు అంబాల చంద్రమౌళి మాదిగ డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ ఆధ్వర్యంలో విహెచ్పిఎస్ 18వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మడిపల్లి శ్యాంబాబు, అంబాల చంద్రమౌళి మాదిగ లు హాజరై మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ అధికారం ఇస్తే వికలాంగులకు రూ.6,000, చేయూత పింఛన్ దారులకు 4000 ఇస్తామని నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చి నేటికీ 20 నెలలు గడుస్తున్న కానీ పెన్షన్ పెంచకుండా మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లాలో ఉన్న వికలాంగులు చేయూత పెన్షన్ దారులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పెన్షన్ పెంచడం కోసం జరుగుతున్న పోరాటంలో పెద్ద ఎత్తున సెప్టెంబర్ 9న పరేడ్ గ్రౌండ్ హైదరాబాదులో జరుగు వికలాంగు ల,చేయూత పెన్షన్ దారుల మహా గర్జనను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్య క్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ భూపాల్ పల్లి జిల్లా నాయకులు అంతడుపుల సురేష్ మాదిగ, ఒంటెరి సమ్మయ్య మాదిగ, దోర్నాల నరేష్ మాదిగ, ఒంటేరు నాగరాజు మాదిగతదితరులు పాల్గొన్నారు.

## రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి



**ప్రజాపక్షం/జనగామ :** రైతులు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని జనగామ మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మార్కెట్‌లోని హమాలీలు, దుబాయిలు, స్వీపర్లు మొత్తం 326 మందికి బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, మార్కెట్ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ నిరంతరం మార్కెట్ అభివృద్ధి కోసమే కృషి చేస్తుందన్నారు. హమాలీ కార్మికులు, దడుబాయిలు, స్వీపర్లను ప్రభుత్వ తరుపున వ్యాపారుల నుండి అందించాల్సిన సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు మోకు కనకారెడ్డి, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి జీవన్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్లు బానోతు బన్సినాయక్, బొట్ల నర్సింగరావు, నీలం మోహన్, అడ్తి అయోసియేషన్ అధ్యక్షులు మాశెట్టి వెంకన్న, దడువాయి సంగం అధ్యక్షులు గూండెల్లి రాజు, హమాలీ సంఘం నాయకులు భీరయ్య , బుడిగే వీరస్వామి, ఐలయ్య, మెరుగు అంజనేయులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం వద్ద గోదావరి పరవళ్ళు



**ప్రజాపక్షం/భూపాలపల్లి/కాళేశ్వరం:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల వరద ఉధృతి భారీ ఎత్తున చేరుతుండటంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం వద్ద గురువారం మళ్ళీ గోదావరి పరవళ్ళు తొక్కుతోంది. పుష్కర ఘాట్ తీర వద్ద గత వారం రోజుల క్రితం గోదావరి వరద ఉధృతి పెరిగి ఉగ్రరూపం దాల్చిన గోదావరి మొదటి ప్రమాద హెచ్చరికను దాటి కొనసాగిన గోదావరి క్రమక్రమంగా తగ్గుముఖం పట్టి గురువారం ఉదయం వరకు 2.12 లక్షల క్యూసెక్కులకు తగ్గి నీటి ప్రవాహం కొనసాగగా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువలోని కడెం, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టుల గేట్లు ఎత్తి భారీగా వరద నీటిని దిగువకు విడుదల చేయడంతో కాళేశ్వరం వద్ద గోదావరి వరద ఉధృతి మళ్ళీ భారీ స్థాయిలో పెరిగి స్నాన ఘట్టాలను ముంచెత్తి గురువారం సాయంత్రం వరకు 4.51 లక్షలకు చేరి దిగువకు ఉరకలేస్తుంది.కాగా తెల్లారేసరికల్లా గోదావరి వరద ప్రవాహం మరింత స్థాయిలో పెరగనున్నట్లు అధికారులు భావిస్తున్నారు. గోదావరి పరివాహక లోతట్టు ప్రాంతాలను ఇప్పటికే అధికారులు అప్రమత్తం చేశారు.

## 30న జాబ్ మేళాలో పాల్గొనాలి

**ప్రజాపక్షం /జనగామ:** ఈ నెల 30న నిర్వహించే జాబ్‌మేళాలో నిరుద్యోగ యువకులు పాల్గొనాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి సాహితి తెలిపారు. గురువారం ఒక ప్రకటన చేస్తూ ప్రైయివేట్ సెక్టార్‌లో ఉద్యోగాల కొరకు హైదరాబాద్‌లోని ఆపోలో ఫార్మసీలో ఫార్మాసిస్టు, అసిస్టెంట్ రిటైల్ అపోసియేయట్ వంటి 80 పోస్టులకు జాబ్‌మేళా నిర్వయించడం జరుగుతుందన్నారు. ఎస్ఎస్‌సి నుండి ఎంఫార్మసీ వరకు చదివి 18 నుండి 35 ఏళ్ల వయస్సు గల వారు హాజరు కావాలనానరు. 12వేల నుండి 25వేల వరకు వేతనం పొందవచ్చునన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 30 గంటల నుండి ఈ జాబ్‌మేళా నిర్వయించబడుతుందన్నారు.

## వాణి హైస్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని వాణి హైస్కూల్‌లో వినాయక చవితి సందర్భంగా బుధవారం మట్టి వినాయక విగ్రహాలను తయారుచేసి పంపిణి చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ భాస్కరుని సుమలత చేతుల మీదుగా విగ్రహా పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పర్యావరణానికి హాని చేయని మట్టి వినాయకులను తయారుచేసి పంపిణి చేయడం వలన కొంత వరకు పర్యావరణాన్ని పరిరక్షించొచ్చున్నారు. కావున అందరు మట్టి వినాయకులను వాడాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాబు, వినయ్, స్వాతి, శ్రీలత, మౌనిక, వాణి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హోటల్‌ను ప్రారంభించిన ఎస్ఐ సృజన్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండల కేంద్రంలో జనగామసూర్యపేట ప్రధాన రహదారి ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన ఏర్పాటుచేసిన శ్రీఅన్నపూర్ణదేవి మెస్ హోటల్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్‌తో కలిసి ఎస్ఐ ఊర సృజన్‌కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ జిల్లా చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి, మండల ఎస్సీ, బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు నాగరాజు, నాయకులు గణేష్, రసూల్, రమేష్, యాకస్వామి రాంచందర్ నాయక్, రమేష్, జాకీర్, తదితరులు పాల్గొన్నారు.

## గానుగుపహాడ్ వద్ద లారీ బోల్తా..

**ప్రజాపక్షం/జనగామ :** జనగామహుస్నాబాద్ రోడ్డులో గానుగుపహాడ్ వాగు వద్ద లారీ బోల్తా పడింది. గానుగుపహాడ్ బ్రిడ్జీ గత కొన్నేళ్లుగా నిర్మాణంలో ఉంది. ఇటీవల కొట్టుకుపోవడంతో పోలీసులు మట్టిరోడ్డు వేశారు. బ్రిడ్జీ నిర్మాణం జరుగుతుందన్నారు. గత రెండు, మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో మట్టి కుంగిపోతుంది. జనగామ నుండి హుస్నాబాద్ వైపు వెళ్తున్న లారీ అదుపు తప్పి గురువారం ఉదయం బోల్తా పడింది. బ్రిడ్జి నిర్మాణం కోసం ఇటీవల యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో దీక్షలు చేశారు. అయినా అధికారులు పట్టించుకోలేదు. లారీ బోల్తా పడడంతో హుస్నాబాద్ వెళ్లాల్సిన వాహనదారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది. గానుగుపహాడ్ గ్రామం నుండి చుట్టుగా తిరిగి వెళ్లాల్సి వస్తుంది.

## రైతులకు సరిపడా యూరియాను అందించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతులకు సరిపడా యూరియాను ప్రభుత్వం తక్షణమే అందించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రం వద్ద యూరియా కోసం బారులు తీరిన రైతులను ఎర్రబెల్లి వివరాలు అడిగి అధికారులకు ఫోన్ చేసి రైతులకు తక్షణమే యూరియా ఇవ్వాలన్నారు. ప్రజాపాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. పార్టీ నాయకులు, రైతులు, తదితరులున్నారు.

## కొలువుదీరిన ఆర్ఎస్ ప్లాజా గణనాథుడు

**ప్రజాపక్షం/మరిపెడ :** గణపతి నవరాత్రి ఉత్సవాలు మండలంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని గ్రామాలలో తో పాటుగా గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణపయ్య కమిటీ, రేసు సత్తిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కొలువుదీరారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సుధ, అరుణ్, లడ్డు దాత షేక్ సల్మాన్, కమిటీ సభ్యులు పులిచింతల కర్ణాకర్ రెడ్డి, వీసారపు శ్రీపాల్ రెడ్డి, వేర్మారెడ్డి కరుణాకర్ రెడ్డి, వెంకన్న, నరసింహారెడ్డి, భక్తులు, పాముల సురేష్, పాల్గొన్నారు.

# కూరగాయల సాగుతోనే అధిక లాభాలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని వరి నుండి పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మునగ & మల్బరీ సాగు చేయాలని జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. గురువారం జిల్లా ఉద్యానవన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి తదితర గ్రామాలలో సాగులో ఉన్న ఆయిల్ పామ్, అంతర పంటలు, పూల తోటలను సంబంధిత అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారి రైతులకు సాగుపై పలు సాంకేతిక సలహాలు అందజేస్తూ రైతులు నికర ఆదాయం ఇచ్చే కూరగాయల పంటలను సాగు చేయాలని విజ్ఞప్తి చేశారు. పామాయిల్ తోటలలో మొదటి నాలుగు సంవత్సరాలలో అంతరపంటల కింద కూరగాయలు సాగు చేసే ప్రతీ రైతుకు ఎకరానికి రూ. 2,100/ అందించబడునని తెలిపారు. ప్రతి రైతు పొలం గట్ల మీద, పొలం చుట్టూ, పెరట్లో, ఆయిల్ పామ్, పండ్ల తోటలలో అంతర పంటలుగా, డాబాల మీద, ఇంటి ముంగిట



రోజువారి అవసరాల నిమిత్తం అన్ని రకాల కూరగాయలను సాగు చేసుకోవాలన్నారు. కూరగాయల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, నూతన రకాల సాగు, ప్రోట్రేస్లలో నారు పెంపకం, ఎత్తు మడులు, మల్చింగ్, బిందు సేద్యం, ఫర్టిగేషన్, వేప పిండి, ఆముదం పిండి వాడకం, వేప నూనె పిచికారి చేయటం, పసుపు రంగు అట్టల వాడకం, సిఫారసు చేసిన ఎరువులు వాడటం, పందిరిపై కూరగాయల సాగు, ట్రెల్లిస్ మెథడ్ లో టమాటా సాగు మొదలైన పద్ధతులు పాటించాలన్నారు.బోర్ల క్రింద ఆయిల్ పామ్, పండ్ల తోటలు, కూరగాయలు, పూలు, మల్బరీ, పలు రకాల ఉద్యాన పంటలు సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఆర్. శాంతిప్రియ, రైతులు నాగేశ్వర రావు, కొండల్ రావు, మైసయ్య పాల్గొన్నారు.

## వినాయక మంటపాల వద్ద డిజెలు పెట్టవద్దు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాల వద్ద డీజేలు, సౌండ్ సిస్టమ్‌లు ఏర్పాటు చేయవద్దని ఎస్ఐ పవన్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో మండలంలోని పలు గ్రామాలలోని డీజే ఆపరేటర్లతో ఎస్ఐ పవన్‌కుమార్ సమావేశం నిర్వహించారు. అనంతరం సౌండ్ సిస్టం, డీజే ఆపరేటర్స్‌ను తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలలో ఎవరైనా నిబంధనలను ఉల్లంఘించి డీజేలు పెడితే ఆపరేటర్స్ మీద కేసులు నమోదుచేసి జైలుకు పంపించి రూ.50వేల జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీజే ఆపరేటర్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు పరిశ్రమ కై పోరాడితే కేసులు పెట్టిన టిఆర్ఎస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరై కాంగ్రెస్ పార్టీ మాజీ. టిపిసిపి మెంబర్ దస్రు నాయక్, సిపిఐ పట్టణ సహయ కార్యదర్శి రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట ప్రకారం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని, సిపిఐ, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమపై పోరాటాల నిర్వహిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం వల్ల ఉద్యమకారులందరూ కోర్టుల చుట్టూ తిరగవలసి వస్తుందన్నారు. ఉద్యమాలు అణచటానికి ఎన్నో ప్రయత్నాలు చేసినా కానీ పోరాటాలు చేయటానికి వెనుకడుగు వేయలేదు అన్నారు. కేంద్ర ప్రభుత్వం బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని చేస్తున్న పోరాటాలు బిజెపి మంత్రులకు ఎంపీలకు కనబడటం



లేదా వినపడడం లేదా అని అన్నారు మీ పదవులకు రాజీనామా చేసి బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని పోరాటాలలో పాల్గొనాలన్నారు. రానున్నటువంటి రోజుల్లో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ cpi పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో. మేక వీరన్న. రాములు నాయక్. కేదాసు రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అవసరాల మేరకు యూరియా అందించాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతులకు సీజన్‌లో అవసరాల మేరకు యూరియాను అందించాలని రైతు సంఘం నాయకులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రైతులకు యూరియా కొరత రాకుండా చూడాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రాపర్తి సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు సారయ్య, మండల రైతు సంఘం కార్యదర్శి సంపత్‌లు ఏవో శరత్ చంద్రతో మాట్లాడారు. ప్రభుత్వం స్పందించి సకాలంలో యూరియా సప్లై చేయకుంటే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు వరం కళ్యాణలక్ష్మి పథకం



**ప్రజాపక్షం/టేకుమట:** మండల కేంద్రంలోని ఎంఆర్‌సి భవనంలో తహసిల్దార్ విజయలక్ష్మి అధ్వర్యంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు హజరైయ్యారు..ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మి 40 మంది లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు చేతుల మీదిగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో వ్యవసాయ పనులకు వెళ్ళే దారులకు రోడ్డు వేశామని,అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు.మండలంలోని మండల పరిషత్ కార్యలయానికి కోటి అరువై లక్షలతో నూతన భవనం ఏర్పటు చేస్తున్నామని అన్నారు.ఈ మండలంలోని పెదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణీ చేశామన్నారు.మీరు నన్ను గెలిపించినందుకు మీ సేవకుడిగా అనేక అభివృద్ధి పనులు చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంతోష్ కుమార్,మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి,మార్కేట్ కమీటి చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, జిల్లా ప్రధానకార్యదర్శి తిప్పిరెడ్డి కృష్ణరెడ్డి,మార్కెట్ కమీటి డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు,వైనాల రవిందర్,కత్తి సంపత్,శాస్త్రాల కిరణ్,కొల్గూరి అనిల్,బండి రవిందర్,నాంపెల్లి వీరేషం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గోన్నారు..

## యూరియా సరఫరాపై కాంగ్రెస్ అసత్యపు ప్రచారాలు మానుకోవాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** యూరియా సరఫరా కాంగ్రెస్ పార్టీ అసత్యపు ప్రచారాలు మానుకోవాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకొని ఊక దంపుడు మాటలు మాట్లాడే కాంగ్రెస్ నాయకులారా గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో ఈ రోజు వరకు సరఫరా చేసిన యూరియా బస్తాలు 33361 అని, ఈ సీజన్‌లో ఈ రోజు వరకు రైతులకు అందించిన యూరియా 29304 బస్తాలు, గత సీజన్‌తో పొలిస్తే ఇప్పటి వరకు 4057 బస్తాలు తక్కువ అందజేసిన కాంగ్రెస్ ప్రభుత్వమని, కానీ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఒక రోజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒక రోజు ప్రెస్ మీట్‌లు పెట్టి అబద్ధపు ప్రచారాలను చేస్తూ రైతులను గందరగోళం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలో యూరియా కొరత ఉందన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి దేశంలోనే యూరియా



కొరత ఉందని పత్రిక ముఖంగా తెలియజేస్తారు, కానీ విచిత్రంగా స్థానిక ఎంఎల్‌ఏ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపిలు ఒత్తిడికి తలొగ్గిన బిజెపి ప్రభుత్వం యూరియా రాష్ట్రానికి కేటాయించిందని స్టేట్‌మెంట్ ఇస్తారన్నారు. దీనిని బట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఉన్న కపట నాటకం బయట పడింది. మండల ఏవోని సంప్రదిస్తే విచిత్రంగా ఇంకా 50 శాతం యూరియా అవసరముందని తెలియజేస్తూ నానో యూరియాను వాడాలని సూచిస్తాడని, ఇలాంటి పొంతన లేని మాటలతో రైతులను గందరగోలాన్ని సృష్టిస్తూ పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా రైతుల నోట్లో మన్ను కొట్టాలని కాంగ్రెస్ నాయకులు ప్రకటనలు చేస్తున్నారన్నారు. దమ్ముంటే కాంగ్రెస్ మండల నాయకులు రైతుల మధ్యలో రైతుల ముందుకు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి మల్లిఖార్జునరావు అన్నారు. మండల కేంద్రంలోని సబ్‌సెంటర్‌ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. ఎంపీడీవో పంచాయితి కార్యదర్శి, స్థానిక ప్రజాప్రతినిధులతో సమావేశమై సీజన్ వ్యాధుల నివారణపై చర్చించి దోమలు పెరిగే ప్రాంతాలను గుర్తించాలని వాటిని నియంత్రించాలని పరిశుభ్రతను పాటించాలన్నారు. అనంతరం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థల పరిశీలన చేశారు. అన్ని హంగులతో కూడిన భవనాన్ని త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి భాగ్యలక్ష్మి, ఏఎన్ఎం వసంత, అర్జుల మధుసూధన్‌రెడ్డి, పింగిలి జగన్మోహన్‌రెడ్డి, బృంగి పరమేశ్వర్, పాల్గొన్నారు.

## గోదావరి వరద ఉధృతికి ఉప్పొంగిన చంద్రుపల్లి వాగు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ఎగువలోని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని దిగువకు వదలడంతో మహాదేవపూర్ మండలం అన్నారం కాళేశ్వరంఅన్నారం ప్రధాన రహదారిలోని చంద్రుపల్లి వాగు ఉప్పొంగి గురువారం రాకపోకలు నిలిచిపోయాయి. సరస్వతి బ్యారేజ్ దిగువలోని లోతట్టు ప్రాంతమైన చంద్రుపల్లి గ్రామం వద్ద గోదావరి వరద ముంపుకు పంటలు నీట మునిగాయి.దీంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో రాజుపేట గ్రామంలో పేద కుటుంబానికి చెందిన కర్రి పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా వారి దశ దిన కర్మలు చేయుటకు తీవ్ర ఇబ్బంది పడుతుంటే విషయం తెలుకున్న శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ ఛైర్మెన్ బాడిశ నాగరమేష్ వెంటనే స్పందించి ట్రస్ట్ సభ్యురాలు కొమరం ధనలక్ష్మి చేత బాధిత కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆపదలో వున్నా బాధిత కుటుంబానికి అడగగానే అండగా నిలిచిన శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ కు స్థానికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కర్రి శ్రీను జానపట్ల జయరాజు, జై భీమ్ రామ్మోహన్, కర్రి చందు, కరకపల్లి సత్యం, కర్రి వెంకటేశ్వర్లు, సాయి కర్రి వెంకన్న, రాములు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మించాలి

**ప్రజాపక్షం/టేకుమట్లః** అంకుషాపూర్ గ్రామాల మధ్య వంతెన నిర్మాణం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజు,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ లు అన్నారు. రెండు రోజులుగా భారీ వర్షలు పడడంతో అంకుషాపూర్ గ్రామల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.లో లెవల్ వంతనలపై వర్షపు నీరు చేరడంతో ఈ రెండు గ్రామాల మధ్య ప్రయాణిస్తున్న రవాణ దారులు, విధ్యార్థులు ,ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వలు పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారయణరావు హై లెవల్ వంతెనను నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

## రైతుల బాధలను గాలికోదిలేసిన కాంగ్రెస్ సర్కార్

**ప్రజాపక్షం/ములుగు:** రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యిందని ములుగు మండలాధ్యక్షుడు శానికొమ్ము రమేష్ రెడ్డి అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై యూరియా కోసం ధర్నా చేస్తున్న రైతులకు బిఆర్ఎస్ శ్రేణులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ములుగు మండలాధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందించాలని, రైతులు ఇబ్బంది పడుతున్న కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.రైతులను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో నిలదీయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, వేములపల్లి బిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుటోత చంద్రమౌళి, దాసరి రమేష్, గరిగే రఘు, ఉయ్యాల భద్రయ్య, పావురాల బిక్షపతి, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్, పాల్గొన్నారు.

# కుంగిన కల్వర్టును పరిశీలించిన మంత్రి

**ప్రజాపక్షం/నిజాంపేట్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనానికి మండల పరిధిలోని గ్రామాలలో చెరువు కుంటలు రోడ్లు తెగిపోవడంతో అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రోడ్లను పరిశీలించారు. మండల పరిధిలోని నందిగామ వద్ద నేషనల్ హైవే 765 రోడ్డు కల్వర్టు కుంగినందున రామాయంపేట సిద్దిపేట రోడ్డు రాకపోకలు బుధవారం నుండి బందు అయినాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహా వచ్చి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంకా రెండు రోజులు తుఫాను ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరం ఉన్నట్లయితేనే



ఇండ్లలో నుండి బయటకు రావాలని లేకుంటే ఇండ్లలోనే ఉండాలని ప్రజలకు సూచించారు. తుఫాను తాకిడికి ఎవరైనా ఇండ్లను కోల్పోయినట్లయితే వారికి ఇందిరమ్మ ఇల్లు తప్పకుండా ఇస్తామని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి ప్రజలకు తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మహిపాల్ రెడ్డి, నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నార్లాపూర్ మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ రమ్యశ్రీ, ఎస్సై రాజేష్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఏఈ బిక్షపతి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హిమాద్, ప్రీతి, టిపిసిసి కార్యదర్శి సుప్రభాత రావు రమేష్ రెడ్డి, అజయ్, యూత్ అధ్యక్షులు రామచందర్, ఆకుల బాలయ్య, శ్రీనివాస్, ముత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం /కొండాపూర్ :**భారీ వర్షాల కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని ఆత్మకమిటీ చైర్మన్ వై ప్రభు సూచించారు. అత్యవసరమైతే తప్ప ఎవ్వరు బయటకు రావద్దని చిన్న పిల్లలను బయటకు రానివ్వకూడదని అలాగే వాగులు ,కుంటలు, చెరువుల వద్దకు చూడటానికి వెళ్లరాదని కరెంటు స్థంభాలకు వైర్లకు దూరంగా ఉండాలని రైతులు పొలాల వద్ద కరెంటు పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలాలలో వర్షపు నీరు నిల్వ ఉంటే వెంటనే తొలగించి పంటలను రక్షించుకోవాలని సూచించారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్

**ప్రజాపక్షం /సంగారెడ్డి :**భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించిన నేపథ్యంలో మాట్లాడుతూ అత్యవసర మైతే తప్ప ఇండ్లలో నుంచి బయటకు రావద్దని కోరారు. విద్యుత్ సరఫరాల అంతరాయం, తీగలు తెగి పడడం ,వరద నీరు నిలిచి పోవడం చెట్లు కూలిపోవడం వంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినప్పుడు మున్సిపల్ అధికారులకు సమాచాం ఇవ్వాలని సూచించారు. రోడ్లపై నీటితో నిండిన గుంటలు ఉండటలో ,జారీ పడటం వంటివి జరిగే అవకాశాలు ఉన్నందున వాహన దారులు డ్రైవింగ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ ,వాటర్ వర్క్స్ ,ఎలక్ట్రికల్, శానిటేషన్, తదితర శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుపుతూ ప్రజలకు లాంటి ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓపెన్ నాలాలు పొంగి వరద నీరు సమీపంలోని కాలనీలు ఇండ్లలో కి చేరకుండా పర్యవేక్షణ చేయాలని వెల్లడించారు. ప్రదాన రోడ్లతో పాటు కాలనీలు బస్తీలలో ఎక్కడా వర్షపు నీరు నిలవకుండా సాఫీగా నీటి ప్రవాహం జరిగేలా చర్యలు తీసుకోవాలని చింతా ప్రభాకర్ ఆదేశించారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రజాపక్షం /కొండాపూర్ :** భారీగా కురస్తున్న వర్షాలకు నష్టం కలిగిన రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సి.హెచ్, దశరథ్ అన్నారు. మండల కేంద్రమైన కొండాపూర్‌లో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి విష్ణువర్దన్ రెడ్డి తో కలిసి దశరథ్ మాట్లాడుతూ జిల్లా లో కురుస్తున్న భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని పంట నష్టాన్ని అంచనా వేసే రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. బారీ వర్షాలకు పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు ధ్వంసం అయ్యాయని రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. సీజినల్ వ్యాదులు రాకుండా అధికారులు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతుసంఘంతరపున విజ్ఞప్తి చేశారు.

## మండల విద్యాధికారులు విధిగా పాఠశాలలు తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ పి,ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** మండల విద్యాదికారులు ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాద్యాయులు విదిగా పాఠశాలలు తనిఖీ చేయాలని ,తనిఖీ వివరాలు విధిగా స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని ,చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. గురువారం జిల్లా విద్యా శాఖ ఆద్వర్యంలో మండల విద్యాదికారులు ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాద్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యలో కొనసాగుతున్న వివిధ రకాల కార్యక్రమాలపై విషయాల వారీగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల విద్యాదికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాద్యాయులు రెగ్యులర్‌గా పాఠశాలను సందర్శించి అక్కడ కొనసాగుతున్న కార్యక్రమాలను స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్ నందు విధిగా అప్లోడ్ చేయవలసిందిగా ఆదేశించారు. ముఖ గుర్తింపు హాజరలో బాగంగా విద్యార్థులు ఉపాద్యాయులు హాజరు తప్పని సరిగా నమోదు చేయాలని సూచించారు. పాఠశాలలో మౌళిక వసతులు కల్పనలు ప్రత్యేకించి కరెంటు సదుపాయం, మరుగు దొడ్లు, తాగునీరు. తదితర విషయాలపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆదేశించారు. పాఠశాలలో విద్యార్థుల వాస్తవిక నమోదు డైస్ డాటా మద్య వ్యత్యాసము ఉండ కూడదని సూచించారు. విద్యార్థుల ఆదార్ నమోదు ,ఆన్లైన్ డేటా ఎంట్రీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో కొనసాగుతున్న ఎఫ్ఎస్ఎస్ ఎలెపిలో నిర్దేశించి కార్యక్రమాలను సమయసారిని ప్రకారం పూర్తి చేయాలని వెనుకబడిన విద్యార్థు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కృత్రిమ మేదా ఆదారిత విద్యాభోదనను సమర్థవంతంగా వినియోగించుకోవాలని పిల్లలకు అట్టి విషయాలలో సందేహాలను నివృత్తి చేస్తూ అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుకునేలా చూడాలన్నారు. 59 పూర్వ ప్రాథమిక పాఠశాలల మంజూరును దృష్టిలో ఉంచుకొని అన్ని పాఠశాలలో ఆ విద్యార్థులకు అవసరమైన వాతావరణాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మద్యాహ్న బోజనం కార్యక్రమంలో బాగంగా అన్ని పాఠశాలో అందరూ విద్యార్థులకు గుడ్లు, పంపిణి చేసేలా ప్రదాన ఉపాద్యాయులు చూసుకోవాలని ఆదేశించారు. ఇన్స్పైర మానక్ నామినేషన్‌కు సంబందించి జిల్లాలలోని అన్ని ఉన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయులు వెంటనే వారి విద్యార్థులచే నామినేషన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, జిల్లా విద్యాదికారి యస్ వేంకటేశ్వర్లు, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు ,బాలయ్య, వెంకటేశం ,తాజుద్దీన్ , సుప్రియ అన్ని మండలాల విద్యాదికారులు కాంప్లెక్స్ ప్రధాన ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ఇందరమ్మ ఇళ్లతో నిరుపేద కల నేరవేర్చడమే లక్ష్యం

**ప్రజాపక్షం /గుమ్మడిదల :**పేదల ఇండ్ల కలను నేరవేర్చడినికి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టినటు వంటి ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం వారి కలలను సాకారం చేయడమే లక్ష్యంగా ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లతో వారి కన్నుల్లో సంతోషాన్ని నింపుతున్నారు. అదే క్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ ,బొంతపల్లి వార్డు గతంలో ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో కేవలం రెండు ఇండ్లు మాత్రమే రావడంతో గ్రామస్థులు అభ్యర్థన మేరకు మరల సర్వే నిర్వహించాలని అర్హులైన 56లబ్దిదారులకు ఇందిరమ్మ, ఇళ్లను సాంక్షన్ చేయించి అట్టి మంజూరు కాబడిన ప్రీ సైడింగ్ కాఫీలను గురువారం మాజీ ప్రతినిదులతో కలిసి మున్సిపల్ కమీషనర్ దశరథ్ పోసిడింగ్ కాపీలను అందజేశారు. దశరథ్ మాట్లాడుతూ మంజూరి పత్రాలు తీసుకున్న వారందరు వెంటనే పదిహేను రోజుల్లో ఇంటి నిర్మాణం పనులకు భూమి పూజ చేయాలని సూచించారు. మాజీ ఎంపిటీసీ సురభి, నాగేందర్ గౌడ్, నాయకులు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, తదతరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ అశోక్ చెరువు పరిశీలన

**ప్రజాపక్షం /కొండాపూర్ :**భారీ వర్షాలకు ఎగువ ప్రాంతం నుండి నీటి ప్రవాహం ఎక్కువ రావడంతో మండల పరిదిలోని మల్కాపూర్ వద్ద చెరువు నిండి పొంగి పొర్లుతుంది. ఈ సందర్బంగా కొండాపూర్ తహసీల్దార్ భి.అశోక్ గురువారం రెవెన్యూ, పోలీస్ , ఇరిగేషన్, సిబ్బందితో కలిసి చెరువును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎగువ నుండి వరద ప్రవాహం రావడంతో చెరువు నిండిపోయిందని చెరువులో నీటి మట్టం పెరిగిందన్నారు. చెరువులోకి వరద ప్రవాహం పెరగడంతో మూడు గేట్లను తెరచి నీటీని దిగువకు వదిలామని తెలిపారు . ఈ కార్యక్రమంలో



తహసీల్దార్ అశోక్, తో పాటు వివిధ శాఖల సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## నందిగామ బ్రిడ్జిని పరిశీలించిన మెదక్ ఎంపి రఘునందన్ రావు



**ప్రజాపక్షం/నిజాంపేట్:**గత రెండు రోజుల్లో కురిసిన భారీ వర్షాలకు నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో 765 డీజి రోడ్డు పై ఉన్న బ్రిడ్జ్ కుంగిపోయింది. విషయం తెలుసుకున్న మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘటన స్థలానికి చేరుకుని వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేషనల్ హైవే అధికారులకు ఫోన్ ద్వారా సమస్యను వెల్లడించారు. త్వరలో నూతన బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. తహసిల్దార్ శ్రీనివాస్, ఎస్సై రాజేష్, బిజెపి నాయకులు మల్లేష్ గౌడ్, గడ్డం శీను, శ్రీనివాస్, చంద్రశేఖర్, రమేష్ ఉన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా జిల్లాకు రెడ్ అలర్ట్

### ఎస్‌పి పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం /సంగారెడ్డి :**భారీ వర్షాల దృష్ట్య జిల్లాకు రెడ్ అలర్ట్ వాతావరణ శాఖ ప్రకటించిందని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ జిల్లా ప్రజలకు సూచించారు. కుండపోతాల కురుస్తున్న వర్షాల దృష్ట్యా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయని ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద ప్రవాహం వలన అనకట్టల వద్ద ప్రమాద స్థాయిని పర్యవేక్షించాడానికి జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ సంగారెడ్డి, మహబూబ్ సాగర్ చెర్వు ,సదాశివపేట, ఊట చెరువులను సందర్శించారు. ఈ సందర్బంగా చెరువుల వద్ద నీటి మట్టాన్ని పరిశీలించి వరద ప్రవాహం వలన అత్యవసర పరిస్థితుల ఏర్పడితే ఏవైన గ్రామాలకు ప్రమాదం ఉండడాన్ని ఇరిగేషన్ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. పోంగి పోర్లే వాగులకు చూడడానికి దాటడానికి ఎవ్వరు రాకుండా ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయించాలని ప్రమాద అంచున బ్రిడ్జ్‌ల వద్ద బందోబస్తు ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ విజిటింగ్‌లో ఎస్పీ వెంబడి సంగారెడ్డి, డిఎస్పీ సత్యయ్యగౌడ్, ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి ,టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, సదాశివపేట మున్సిపల్ కమీషనర్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ ఉన్నారు.

## గ్రామాల్లో మొదలైన ఎన్నికల సందడి




**ప్రజాపక్షం /కొండాపూర్ :**స్థానిక ఎన్నికలకు సంబందించి రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన ప్రకటనతో ఎన్నికల బరిలో నిలచే అభ్యర్థులు నూతన ఉత్సాహంతో ఉన్నారు. ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తరుణంలో ఈసీ ఇచ్చిన ప్రకటనతో అభ్యర్థులు సమరానికి సై అనే దిశగా పావులు కదుపుతున్నారు. ఎన్నికల కమీషన్ 28న ప్రతిగ్రామ పంచాయతీల్లో ఫోటో ఓటర్ జాబితాను ఉండాలని , 29 న జిల్లా స్థాయి ,మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రజా ప్రతినిదులతో సమావేశం నిర్వహించాలని 30న ఓటరు జాబితాపై అభ్యంతరాలు స్వీకరణ, సెప్టెంబర్ 2వ తేదిన తుది ఓటరు జాబితాను సిద్దం చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే . ఈ నేపథ్యంల పోటీ చేసే అభ్యర్థులకు ఆశలు చెగురిస్తున్నాయి. ప్రభుత్వం త్వరలోనే ఎన్నికలను నిర్వహిస్తుందని అందరూ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రిజర్వేషన్ల విషయముపై స్పష్టత రాక ఆయోమయ పరిస్థితిలో ఉన్నారు. ప్రభుత్వం బీసీలకు 42 శాతం, రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలని బావిస్తుండడంతో అలా సాద్యం అవుతుందా లేదా అనే అంశంపై అందరిలోను ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వం పాత రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తుందా. ,బీసీఅకు 42 శాతం కేటాయించి రిజర్వేషన్లలో ఎమైనా మార్పులు చేసి ఎన్నికలు నిర్వహిస్తుందా అనే విషయంపై ఎదురు చూపులు తప్పడం లేదు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఏ రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలను నిర్వహిస్తుందో వేచి చూడాల్సిందే మరి .

# పొంగి పొర్లుతున్న చెరువులు, చెక్‌డ్యాంలు

## వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీసు కమిషనర్ అనురాధ



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అల్పపీడన ప్రభావంతో గత రెండురోజులుగా ఎడతేరుపు లేకుండ కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లాలో చెరువులు,కుంటలు ,చెక్‌డ్యాంలు, వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయం కావటంతో ఇండ్లల్లోకి వరద నీరు వచ్చి చేరాయి. అలాగే పంటపొలాలు సైతం పూర్తిగా నీట మునిగాయి. భారీ వర్షాల మూలంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో జనజీవనం స్థంభించిపోయింది. భారీ వర్షాలు మూలంగా రోడ్లు తెగిపోవటంతో పెద్దఎత్తున నీరు ప్రవహిస్తుండటంతో పలు ప్రాంతాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. జిల్లా లోని అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని పోతారెడ్డిపేట చెరువు వరద చిన్ననిజంపేట వైపు ఉధృతంగా ప్రవహించటంతో పొలాలకు వెళ్లిన ముగ్గురు రైతులు నీటి ప్రవాహానికి భయపడి 24 గంటల పాట వాగు గడ్డపై తలదాచుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసు, రెవెన్యూ అధికారులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. బాధితులకు తాగునీరు, భోజనం డ్రోన్ ద్వారా పంపించారు. రైతులు రాత్రంత భయంతో బిక్కుబిక్కు అంటూ కాలం వెళ్లదీశారు. గురువారం ఉదయం ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం బోట్‌ల ద్వారా వారిని సురక్షిత ప్రాంతానికి తరలించారు. వారు క్షేమంగా తిరిగి రావటం పట్ల బాధిత కుటుంబీకులు,గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. జిల్లాలోని కూడవెల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పంటపొలాలకు వరదనీరు చేరి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్, శ్రీనగర్ కాలనీ, శ్రీనివాసనగర్‌హ, శివాజీ నగర్, హరిప్రియనగర్, అంబేద్కర్‌నగర్, హైద్రాబాద్ రోడ్డు బాపీస్‌ఖానా పూల్ (బ్రిడ్జి ప్రాంతం పూర్తిగా జలమయమైంది. దీంతో ప్రజలు బయటకు వచ్చేందుకు తీవ్ర ఇక్కట్లు పడ్డారు. ముఖ్యంగా ఆప్రాంతాల్లో అపార్టుమెంట్లు, సెల్లార్లు లో పెద్ద ఎత్తున నీరు చేరింది. అపార్టుమెంట్లు చాల వరకు స్విమ్మింగ్ పూల్స్‌ను తలపించాయి. మోకాళ్ల లోతుకు పైగా నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు బిక్కుబిక్కు మంటు సేద తీరారు. అలాగే ఎన్స్‌న్‌పల్లి, మెడికల్ కళాశాల ప్రాంతంలోని బైపాస్ రోడ్డు తెగిపోవటంతో ఆ ప్రాంతాల ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఉదయం పూట పాఠశాలలకు వెళ్లెందుకు విద్యార్థులు నానా అవస్థలు పడ్డారు. చివరకు 9గంటల ప్రాంతాల్లో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. గురువారం ఉదయం నుండి వర్షం మోస్తారుగా కురుస్తునే ఉంది. అలాగే దౌల్తాబాద్, తొగుట, గజ్వేల్, వర్గల్ , కొముురవెల్లి మండలాల్లో గ్రామాల్లో ఇండ్లలోకి వర్షపు నీరు చేరటంతో ప్రజలు పడరాని పాట్లు పడ్డారు. భారీ వర్షాల నేపథ్యంతో అత్యవసర పనులకు సైతం ప్రజలు బయటకు వెళ్లెందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

**✲ వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి,సిపి అనురాధ:**సిద్దిపేట జిల్లా పరిధిలో ఎడతేరిపి లేకుండ కురుస్తున్న వర్షాలతో వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ హైమావతి, పోలీసు కమిషనర్ అనురాధలు గురువారం పరిశీలించారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటు అ వసరమగు సహాయక చర్యలు చేపట్టారు. ముందు జాగ్రత్తగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను రప్పించి జిల్లాలో ఎక్కడ ప్రాణనష్టం జరుగకుండ తగిన చర్యలు చేపట్టారు. సిద్దిపేట పట్టణంలోని శ్రీనగర్ కాలనీలోని అపార్టుమెంట్ సెల్లార్ నీట మునగటంతో ఆ ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి, సిపి అనురాధలు పరిశీలించి బాధితులను ఎన్డీఆర్‌ఎఫ్ బృందాలతో పునరావస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కోమటిచెరువు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏలాంటి ఇబ్బందులు జరుగకుండ చూడాలని, అధికారులకు సూచించారు. ప్రజలు ఇండ్లలోనే ఉండాలని. బయటకు వెళ్లవద్దని సూచించారు. తొగుట, గజ్వేల్ మండలాల్లో వారు పర్యటించి వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించి అప్రమత్తంగా ఉండాలని అధికారులకు, ప్రజలకు సూచించారు. కూడవెల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పరిశీలించారు. ఎక్కడ ప్రాణనష్టం జరుగకుండ చూడాలని, ఎన్‌డిఆర్‌ఎఫ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. వీరి వెంట ఏసిపి రవీందర్‌రెడ్డి. పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఓటరులిస్టు ప్రదర్శన




**ప్రజాపక్షం/శివ్వంపేట :** జిల్లా అధికారుల ఆదేశానుసారం మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీలలో గ్రామాల వారిగా ఓటరు లిస్టు ప్రదర్శించడం జరిగిందని ఎంపీడీఓ వెంకటలక్ష్మ మ్మ తెలిపారు. ఎవరివైనా తప్పులు ఉంటే 31వ తేది లోపు సరిచేసుకోవాలని సెప్టెంబర్ 2వ తేదిన ఫైనల్ లిస్టు ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఎంపీఓ తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

## సురక్షిత ప్రాంతమైన పాఠశాలకు తరలింపు

**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో ఎస్సీ కాలనీ లోతట్టు ప్రాంతంలో ఉన్నందున బిబిపేట చెరువు కట్టకు గండిపడి తెగిపోయే ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున, ముందస్తుగా ఎంపీడీవో ఎమ్మార్వో ఇక్కడి ప్రజలను లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతం అయిన హైస్కూల్లో వారికి భోజనాలు ఏర్పాటు తోపాటు రాత్రికి ఇక్కడి ప్రజలకు పడుకోవడానికి సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. సంబంధిత అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి ముందు జాగ్రత్తగా ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నందుకు ప్రజలు వారికి ధన్యవాదాలు తెలిపారు. డిప్యూటీ ఎమ్మార్వో రమ్యశ్రీ ఆర్ఐలు ప్రీతి, ఇమా ద్, కార్యదర్శులు మమత, ప్రశాంత్ గౌడ్, నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎక్స్ ఎంపీపీ సిద్దిరాములు, మద్దికుంట శ్రీనివాస్, ఎల్లా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వరదనీటి ప్రాంతాలను పరిశీలించిన హరికృష్ణ



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** సిద్దిపేటలో భారీ వర్షం మూలంగా వరదతో నీటమునిగిన శ్రీనగర్‌కాలనీ,శ్రీనివాసనగర్,కోమటిచెరువు పరివాహక ప్రాంతాలను కాంగ్రెస్ నియోజక వర్గం ఇన్‌చార్జ్ పూజల హరికృష్ణ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అదైర్య పడవద్దని సూచించారు. వరదనీటితో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే తనకేమి పట్టనట్లుగా ఎమ్మెల్యే హరీష్‌రావు వ్యవహరిస్తున్నారన్నారు. సిద్దిపేటలో గాకుండ ఇతర జి ల్లాలో హరీ ష్‌రావు పర్యటిస్తూ ఇక్కడి ప్రజలను గాలికి వ దిలివేశారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు స్వయంగా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలతో కలసి వాటర్ క్యాన్లను, ఆహార పదార్థాలను ప్యాకెట్లను అందచేశారు. ప్రజలు వరదనీటితో ఇక్కట్లు పడుతున్న మున్సిపల్ పాలక వర్గం పట్టించుకోవటం లేదన్నారు. పట్టణంలోని 43 వార్డులోని కౌన్సిలర్లు ఇండ్ల నుండి బయటకు రావటం లేదన్నారు. ఇప్పటికైన ప్రజల ఇబ్బందులను తెలుసుకొని వార్డులో తిరిగి ప్రజల కష్టాలను తీర్చాలన్నారు. తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డుల్లో తిరుగుతూ ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నారన్నారు. పట్టణంలో జరిగిన నష్టాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లామన్నారు. ప్రజలు ఎవ్వరు చెరువులు, కాల్వల వద్దకు వెళ్లవద్దని. చిన్నపిల్లలను రోడ్లపైకి పంపించవద్దని సూచించారు. వారి వెంట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్, గోపికృష్ణ, మీసం మహేందర్. అర్షద్, వాహబ్, రషద్, మహిపాల్‌రెడ్డి, ఎర్ర మహేందర్, జనార్ధన్‌రెడ్డి, వంశీ,శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో కాంగ్రెస్ సర్కార్ విఫలం

### ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

**ప్రజాపక్షం/గజ్వేల్:**సాగుకు సరిపడా యూరియా సిద్ధంగా ఉంచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందగా, వర్షాలు పడుతున్నప్పటికీ సర్కార్ మొద్దు నిద్ర వీడడం లేదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ లోని కెసిఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. భారీ వర్షాలతో రైతులకు నష్టం జరుగుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదనీ, అయితే నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా చెరువులు, కుంటలు, నీటి వనరులు ప్రమాదకర స్థాయికి చేరుకుంటుండడంతో పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్, బిజెపి సమర్థ విధానాలతో యూరియా అందక అన్నదాతలు కేంద్రాల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వరద తీవ్రతతో పత్తి , మొక్కజొన్న తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య సయోధ్య లేకపోవడం ఫలితంగా ప్రజలు సమస్యలతో దిక్కుతోచని స్థితిలో ఉన్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ము న్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, మండల పార్టీ అధ్యక్షులు బెండే మధు, వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి, రాష్ట్ర యూత్ వింగ్ నేత జుబేర్ భాష, మాజీ జెడ్పిటిసిలు మంగమ్మ రామచంద్రం, డాక్టర్ మల్లేశం, నేతలు విరాసత్ అలీ, రమేష్ గౌడ్, అమరేందర్, తదితరులున్నారు.

## మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** వ్యవసాయ యాంత్రీకరణ ఉప మిషన్ కేంద్ర ప్రభుత్వ పథకం ద్వారా మహిళా రైతులకు సబ్సిడీపై మండలానికి 16 వ్యవసాయ పనిముట్లు కేటాయించారు. ఇందులో 7 పవర్ స్ప్రేయర్స్ కేటాయించగా 5 జనరల్ కేటగిరికి, 2 ఎస్సీ కేటగిరికి కేటాయించారు. పవర్ స్ప్రేయర్ పూర్తి ధర రూ. 25,500 కాగా, సబ్సిడి 10 వేలు పోగా రైతు వాటగా 15,500 చెల్లించాల్సి ఉంటుంది. అలాగే రోటవేటర్ పూర్తి ధర రూ. 1,43000లు కాగా రూ.50,000సబ్సిడి వర్తించగా, రైతులు రూ. 93,000 చెల్లించాల్సి ఉంటుంది. మండలానికి 2 బ్రస్ కట్టర్‌లు, పవర్ వీడర్లు కేటాయించారు. కావాల్సిన మహిళా రైతులు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్, ట్రాక్టర్ ఆర్‌సి జిరాక్స్ కాఫీలతో సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి దరఖాస్తు చేయాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు పేర్కొన్నారు.

## ఈత మొక్కలను నాటిన ఎక్సైజ్ పోలీసులు, మున్సిపల్ శాఖ

**ప్రజాపక్షం / హుస్నాబాద్:** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం హుస్నాబాద్ పట్టణ ఎల్లమ్మ చెరువు కట్టపై ఎక్సైజ్ శాఖ, మరియు మున్సిపల్ శాఖ, గీత కార్మిక సొసైటి అధ్వర్యంలో 500 వందల ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మాట్లాడుతూ నేడు నాటి ఈత మొక్కలను ప్రతి ఒక్కరు బాధ్యతగా చూసుకోవాలని మొక్కలు విరివిగా పెంచడం వల్ల ప్రకృతి పర్యావరణ పెరుగు తుందనిదీనితో పాటు చల్లని గాలి ఆక్సిజన్ పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ రూపరెడ్డి, గీత పారిశామిక సహకార సొసైటి అధ్యక్షుడు పూదరి వరప్రసాదు, డైరెక్టర్ నర్సగౌడు, పూదరి లక్ష్మి నారయణ పూదరి రవిందర్‌గౌడు, చంద్రమౌళిగౌడు, అంజయ్య, తాళ్లపెల్లి లక్ష్మ య్య, పి శ్రీనివాస్, శ్రీకాంత్, బండి కుమార్, రవి, తోపాటు మున్సిపల్ ,ఎ క్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న వానలు..



**ప్రజాపక్షం/వెల్దుర్తి:**రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజా వ్యవస్థ స్తంభించిపోయింది. ఎక్కడికక్కడ వాగులు వంకలు పొంగి పొల్లుతుండడంతో వెల్దుర్తి వెల్దుర్తి వద్ద హల్దీ వాగు ఉధృతంగా ప్రవహించడంతో వెల్దుర్తి మెదక్ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. వెల్దుర్తి దేవతల చెరువు నిండుకుండలా మారి అలుగులు దుక్కుతున్నాయి. అలాగే మండలంలోని వివిధ చెరువుల కుంటలు నిండుకుండలా మారి వాగులు వంకలు ప్రవహిస్తున్నాయి. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ రెవెన్యూ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణాలు చేసుకునేవారు. అత్యవసరమైతేనే ప్రయాణాలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. మండల వ్యాప్తంగా ఎడతెరిపు లేకుండా కురుస్తున్న వర్షాలతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వెల్దుర్తి దేవతల చెరువు అలుగు పారుతుండడంతో ప్రజల తాకిడి మొదలైంది.

## వర్షానికి కూలిన ఇల్లు



**ప్రజాపక్షం/మనోహరాబాద్:**ఇటీవల కురిసిన భారీ వర్షానికి మనోహరాబాద్ మండలంలోని కళ్ళకల్ గ్రామంలో రెండు పెంకటిల్లు బయట గోడలు కూలి రోడ్డుపై పడిన ప్రదేశాన్ని తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, కళ్ళకల్ తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రియాంకతో కలిసి గురువారం ఉదయం పరిశీలించారు. కూలిన గోడలతోపాటు గ్రామంలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెంటనే వాటిని తొలగించాలని గ్రామపంచాయతీ సిబ్బందికి వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఇర్ఫాన్, చుక్క నరసింహ, గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యూష, బాలకృష్ణా రెడ్డి,శేషు పాల్గొన్నారు.